01ATP01_01ATP01.qxd 01-09-2023 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 02 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

# క్రయాల బూటకం..విక్రయాల నాటకం..!

- ప్రశ్నార్థకంగా మారిన రూ.2.63 కోట్ల స్థల స్థిరీకరణ
- రిజిస్ట్రేషన్ దస్త్రాల్లో 9.87 ఎకరాలు.. క్షేత్రస్థాయిలో 5.26 ఎకరాలు
- విలువైన వివాదాస్పద స్థలంపై రౌడీషీటర్ల కన్ను


వివాదాస్పదంగా మారిన భూమి


భూమి కొలతల పటం

**తాడిపత్రి,సెప్టెంబరు1, ప్రభాతవార్త:** ప్రధాన రహదారుల సమీపంలోని భూముల మార్కెట్ విలువ అనూహ్యంగా పెరగడంతో అందరి కన్ను వాటిపై పడుతోంది. జాతీయ రహదారుల పక్కన ఉన్న భూముల ప్రభుత్వ మార్కెట్ విలువ గతంలో ఎకరా రూ. 6 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ. 10 లక్షలకు పెంచారు. దీంతో వీటి బహిరంగ మార్కెట్ విలువ ప్రస్తుతం ఎకరం దాదాపు రూ. 50 లక్షలు పలుకుతోంది. ముఖ్యంగా తాడిపత్రి–అనంతపురం, తాడిపత్రి–గుత్తి మధ్యన జాతీయ రహదారి పక్కన ఉన్న భూముల విలువ చుక్కలనంటుతోంది. ఫలితంగా ఇలాంటి జాతీయ రహదారి పక్కన ఉన్న వివాదాస్పద భూములపై కొందరు కన్నేసి అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారు. క్రయ విక్రయాలపై సరైన అవగాహన లేని అమాయకులు వీటికి బలవుతున్నారు.

**:తాంబూలాలిచ్చాం...తన్నుకు చావండి..!**

రాయలచెరువు–క్రిష్టిపాడు మధ్యన జాతీయ రహదారి పక్కన ఉన్న రూ.2.63 కోట్ల విలువైన భూమి ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను చూస్తే 'తాంబూలాలిచ్చాం..తన్నుకు చావండి' అన్నట్లుంది రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల తీరు. రాయలచెరువు పొలిమేర వద్ద చందన మజారాకు చెందిన సర్వే నం. 734లో పూర్తి విస్తీర్ణం 6.89 ఎకరాలు కాగా సర్వే నం. 734–బి గా సబ్‌డివిజన్ చేసి 1.6 ఎకరాల భూమిని జాతీయ రహదారికి భూసేకరణ కింద సేకరించారు. ఇక మిగిలిన సదరు సర్వే నంబరులోని 5.26 ఎకరాల భూమిని 734–ఎగా నిర్ధారించి 1960 నుంచి క్రయ విక్రయాలు చేపట్టారు. 1960 తర్వాత 1964, 1968, 1971,1982, 1989, 1997, 1999, 2011, 2023 సంవత్సరాలలో క్రయ విక్రయాలు కొనసాగగా..ప్రస్తుతం పశ్వావుల శ్రీనివాసులు 1989 నుంచి 1.32 ఎకరాల్లోనూ, అంపగౌని సురేష్ 1997 నుంచి 1.63 ఎకరాలో ్లనూ, అంపగౌని రమేష్ 1997 నుంచి 1.00 ఒక ఎకరాలోనూ అనుభవంలో ఉన్నారు. వీరి అనుభవంలో ఉన్న మొత్తం 3.95 ఎకరాలు పోగా ఇక 1.27 ఎకరాలు మాత్రమే ఎవరి అనుభవంలో లేకుండా ఉంది. అయితే రిజిస్ట్రేషన్ దస్త్రాల్లో వీరి ముగ్గురి పేరును ఉన్న 3.95 ఎకరాలు కాకుండా ఇంకా నేతిబొట్టు విజయ లక్ష్మి(1982న రిజిస్ట్రేషన్) పేరున 2.63 ఎకరాలు, పూజారి రాజమ్మ పేరున 1.311,2 ఎకరాలు, పూజారి నాగలక్ష్మి పేరున 1.311,2 ఎకరాలు వంతున సంబంధిత అధికారులు రిజిస్ట్రేషన్ చేయడంతో ఈ 734–ఎ సర్వే నంబరు విస్తీర్ణం ఏకంగా 9.87 ఎకరాలకు పెరిగింది. దీంతో ఈ వివాదాస్పద భూమిపై కొందరు రౌడీషీటర్ల కన్ను పడటంతో ప్రస్తుతం అది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ మాత్రమే ఉండి అనుభవంలో లేని వారిని సంప్రదించి సదరు వివాదాన్ని తాము ఏదో మార్గంలో పరిష్కరించుకొని విక్రయించుకుంటామని, తమ పేరున రిజిస్ట్రేషన్ చేయించమని నేర చరిత్ర ఉన్న కొందరు వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికే క్రయ విక్రయాలు చేసిన మరికొందరు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు చర్చ సాగుతోంది. మేము సదరు వివాదంలోకి దిగుతున్నాం..మీకు సంబంధించిన వారితో మేము పోటీ పడబోతున్నాం అంటూ మండలంలోని ఓ రౌడీషీటరు ఇప్పటికే సంబంధీకులకు హెచ్చరికలు జారీ చేసినట్లు వాదనలు వినిపిస్తున్నాయి. వీరికి ఓ వీఆర్వో కూడా బాగా సహకరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

**రిజిస్ట్రేషన్లు చేయడం వీలుకాదు–హనుమానాయక్, సబ్‌రిజిస్ట్రార్, యాడికి. :** చందన మజారాలోని సర్వే నం.734–ఎ లోని భూమి సమస్య గురించి మా దృష్టికి వచ్చింది. సదరు భూమి విస్తీర్ణం సరిపోలని కారణమే గాక రెవెన్యూ రికార్డుల్లో నేటికీ ఎవరి పేరు పొందుపరచకపోవడం, భూ బదలాయింపు (ల్యాండ్ కన్వర్షన్) జరగని కారణంగా ఈ సర్వే నంబరులోని భూమిపై క్రయ విక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లను అనుమతించడం జరగదు.

**రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం సాధ్యం కాదు–అలెగ్జాండర్, తహసీల్దార్, యాడికి. :** యాడికి మండలం చందన మజారాలోని సర్వే నం.734–ఎ కు సంబంధించిన హక్కుదారులు ఎక్కువగా ఉన్నందున, కోర్టులో తమకు యాజమాన్య హక్కులు ఉన్నాయని ఆధారాలతో ఎవరైతే నిరూపించుకొని కోర్టు ఉత్తర్వులు తీసుకొని వస్తారో వారిని హక్కుదారులుగా పరిగణించే విషయాన్ని పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటాం.

# కౌలురైతులకు వైఎస్ఆర్ భరోసా పంపిణీ



ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, తదితరులు , మెగా చెక్‌ను పంపిణ ఈచేస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్ రైతుభరోసా పథకం ద్వారా 615మంది కౌలురైతులకు రూ.48,12,500ల లబ్ధిచేకూరినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వరుసగా 5వ యేడాది మొదటి విడత కౌలురైతులకు వైఎస్ఆర్ భరోసా, ఏసీజన్లో పంటకు ఆ సీజన్‌లో నష్టపరిహారం చెల్లించే పథకం క్రింద ఈ యేడాది మే నుండి ఆగస్టు నెల వరకు కురిసిన అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ పంపిణీ చేసే ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అలాగే ఈ యేడాది మే నుండి ఆగస్టు నెలవ రకు కురిసిన అధిక వర్షాలకు శ్రీసత్యసాయిజిల్లాలో పంట నష్టపోయిన 207 మంది రైతుల ఖాతాలలోకి రూ.41,37,550లు లబ్ధి చేకూరినట్లు కలెక్టర్‌తెలియజేశారు. ఈ మేరకు వాటికి సంబంధించిన మెగా చెక్‌ను కలెక్టర్ చేతులమీదుగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు జిల్లా అగ్రిఅడ్వై జరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఉద్యానవనశాఖ అధికారి చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

**పాతపెన్షన్ విధానం అమలు చేయాలి**

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధాన్ని అమలు చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి బాబా ఫక్రొద్దీన్, కోశాధికారి నారాయణరెడ్డిలతో పాటు జిల్లాలోని అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు శుక్రవారం ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సెప్టెంబర్1ని నిగ్రహ దీనంగా పాటించి ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలియజేశారు.


వినతిపత్రం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం సభ్యులు

**కలెక్టర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు**

రక్షాబంధన్ పవిత్ర రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియా కాన్ఫరెన్స్ హాలు నందు బ్రహ్మకుమారీలు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు రాఖీ కట్టారు. బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధి కుమారి లక్ష్మి మాట్లాడుతూ, అన్న చెల్లెల బంధానికి ప్రతీక అయిన రక్షబంధన్‌ను పురస్కరించుకొని రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు రాఖీ కట్టినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రక్షాబంధన సాంప్రదాయానికి మన భారత దేశంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని, తమ తోబుట్టువులైన అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములు అండగా ఉంటారని భావించి ఈ రాఖీ కట్టడం ఆనవాయితీగా కొనసాగుతున్నదన్నారు. అలాగే తనను సోదరునిగా భావించిన బ్రహ్మకుమారీలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.


కలెక్టర్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

# మేం చెరువులు నింపితే.. మీరు తాగునీరు ఇవ్వలేకపోతున్నారు

- జిల్లాలో తాగునీటి పథకాలను నిర్వీర్యంచేస్తున్నారు - కార్మికులకు వేతనాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఎలా బ్రతికేది
- శ్రీ సత్యసాయి తాగునీటి పథకం కార్మికుల డిమాండ్లు నెరవేర్చాల్సిందే - మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**

మేం అధికారంలో ఉన్నప్పుడు కోట్లు ఖర్చు పెట్టి వందలాది చెరువులు నింపితే.. మీరు నీరు పుష్కలంగా ఉన్నా ప్రజల గొంతు తడపలేకపోతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. గత వారం రోజులుగా శ్రీ సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆమె తీవ్రంగా స్పందించారు. జిల్లాలో వందల కోట్లు ఖర్చు పెట్టి శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాలు నిర్మిస్తే మీరు వాటిని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. గతంలో కరువు కారణంగా నీరు లేక తాగునీటి సమస్య చూశామని, కానీ ఇప్పుడు పుష్కలంగా నీళ్లు ఉన్నా కేవలం కార్మికులకు వేతనాలు ఇవ్వలేక ప్రజల గొంతెండెలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి తాగునీటి పథకి కింద 572 మంది కార్మికులు పని చేస్తుంటే.. వారికి వేతనాలు ఇవ్వలేకపోతున్నారన్నారు. ఇప్పటికే 5 నెలల వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ వంటివి సక్రమంగా చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వచ్చే అరకొర వేతనం రాకపోతే.. కార్మికుల కుటుంబాలు ఎలా బ్రతుకుతాయని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే వందలాది గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. స్థానికంగా నీరు లేక ప్రజలు పొలాల్లో బోర్ల వద్దకు వెళ్తున్నారన్నారు. కార్మికులు సమ్మె చేస్తుంటే.. కనీసం ప్రత్యామ్నాయం కూడా ఏర్పాటు చేయడం లేదని మండి పడ్డారు. జిల్లాలో మంత్రి ఇంత మంది ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఎంపిలు ఉన్నా ఏంటి ప్రయోజనం అన్నారు. కార్మికులకున్న బకాయిలు ఇవ్వాలనుకుంటే ప్రభుత్వానికి ఆది పెద్ద సమస్య కాదని, కానీ వారి పట్ల చిన్నచూపు వైకరితోనే స్పందిచడం లేదన్నారు. ఇప్పటికే వందలాది గ్రామాలు గొంతెండిపోతున్నా ప్రభుత్వం స్పందించలేదంటే.. ఎంతి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించలేకపోతే, తాము కూడా ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని సునీత హెచ్చరించారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# అభివృద్ధి సిఎం ధ్యేయం...ఎమ్మెల్యే


సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాపు

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో సచివాలయ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలం కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.43.60 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనంను సర్పంచి లక్ష్మి అధ్యక్షతన జెడ్పీటీసీ హసీనాబాను, మండల ఉపాధ్యక్షుడు లింగయ్యలతో కలసి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌తోనే రాష్ట్రం అన్ని రంగాలందు అభివృద్ధి చెందుతోందని సుపరి పాలనలో అందించడంలో మన సిఎం పలు రాష్ట్రాలకు ఆదర్శమని కాపు కొనియాడారు. అదేసమయంలో రాష్ట్రంలో అర్హులైన ఆయా సామాజిక వర్గాల వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలు అందిస్తు ఇచ్చిన హామీలను నెరవేర్చిన సిఎం గా జగనన్న ఖ్యాతి గడిస్తున్నారని ఇది చాలదా ప్రతిపక్షాలకు జవాబు అని ఆయన చెప్పారు. గ్రామ సచివాలయాలతో ఒక నూతన వరివడికి తెరలేపి మన జాతిపి వంవాత్మాగాంధీ గ్రావంస్వరాజ్య ఆశయాన్ని నెరవే ర్చి వికేంద్రీ కరణతో సచివాలయాలతో ప్రజల వద్దనే పాలన సాగిస్తున్నారని ఇదేకదా కొత్తపుంతలకు తార్కాణం అని కాపు అన్నారు. మన సిఎం జగన్‌మోహన్‌రెడి ఆలో చనలు పాలనావిధానం అన్ని సామాజిక వర్గాల వారు విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలందు ఎదగాలన్న సంకల్పతో అర్హుల కు పెద్దపీట వేశారని ఆయన తెలిపారు. మన సిఎం సంక ల్పం నెరవేర్చేందుకు నేను సైతం అంటూ పార్టీ నాయ కులు, కార్యకర్తలు నడుం బిగించి ప్రజల చెంత ఉంటూ వారి సమస్యలు పరిష్కరించి వైసీపీకి మరోమారు పట్టంగట్టి మన జగనన్నను ముఖ్య మంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కాపు మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, సర్పంచి మల్లికార్జున లతో కలసి వైసీపీ మైనార్టీ నాయకుడు ఖాశీంపీర ను సన్మాంచారు. సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి, డిప్యూటీ తహశిల్దారు బసవకుమార్, ఈఓఆర్డీ బలరాంరావు, ఎస్.ఐ.రంగడుయాదవ్, జేఈ లక్ష్మీనారా యణ, సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, రుద్రేష్, వైస్‌పర్పంచి కరిడి మల్లికార్జున, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు సింగాడి జగదీష్, రహం తుల్లా, పాటిల్ సందీప్‌రెడ్డి, ధర్మేంద్రగౌడ్, విజైగౌడ్, సురేష్‌యాదవ్, తొండ వెంకటేశులు, నల్లబండ్ల వంద్రప్ప, సింగాడి మంజునాథ్, నాగయ్య, సర్మాస్‌వలి, శివారెడ్డి, తిమ్మారెడ్డి, ఇర్షాద్, వన్నూరుస్వామి, వీరశేఖర్, శంకరప్ప, కృష్ణ, ఇమ్రాన్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


మైనార్టీ నాయకుడు ఖాశీంపీరాను సన్మానించిన ఎమ్మెల్యే కాపు


మొక్కలు నాటుతున్న దృశ్యం

# ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలి - ఎమ్మెల్యే


లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఇంటి పట్టాలు పొందిన లబ్దిదారులు ఇళ్ల నిర్మాణంలో భాగస్వాములై ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో పట్టణంలో ఇంటి పట్టాలు పొందిన లబ్దిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ మంజూరైన ఇంటి పట్టాల్లో ప్రభుత్వమే ఇళ్లు నిర్మిస్తుందన్నారు. కావునా లబ్దిదారులు అందరూ ఇళ్ల నిర్మాణంలో భాగస్వాములై ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవేయండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు - జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన చిన్నపత్రికల ప్రతినిధులు



జిల్లా కలెక్టర్‌ను సత్కరిస్తున్న చిన్నపత్రికల అసోసియేషన్ ప్రతినిధులు, ఎడి వేలాయుధం, సీనియర్ అసిస్టెంట, అక్రిడేషన్ కమిటీ మెంబర్ పుల్లయ్యలను సన్మానిస్తున్న దృశ్యం

**పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 01,ప్రభాతవార్త**

ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు ప్రజలకు, ప్రభుత్వానికి తలలో నాలుకలాంటి వారని, ఎళ్ళవేళలా మీ సేవలు ప్రజలకు ఉపయోగిపడే విధంగా నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లాచిన్నపత్రికల అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు పూలమాలలు వేసి దుశ్శాలువతో సత్కరించారు. అలాగే జిల్లా పౌరసమాచార, సంబంధాల శాఖ ఎడి వేలాయుధం, సీనియర్ అసిస్టెంట్ రామన్న, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు సి.పుల్లయ్యలకు పూలమాలలు వేసి దుశ్శాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎడి వేలాయుధం మాట్లాడుతూ, ప్రతి పాత్రికేయుడు ఎక్కడ అన్యాయం జరిగినా నిలదీయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ మంజూరు చేయడం జరుగుతోందని, ఇంకా ఎవరైనా రానివారు ఉంటే వారికి కూడా త్వరలోనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలియజేశారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు పుల్లయ్య మాట్లాడుతూ, పాత్రికేయులంతా ఐకమత్యంతో ఉండి క్రమశిక్షణగా వారి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో పాత్రికేయ వృత్తికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా చిన్నపత్రికల అసోసియేషన్ ఎడిటర్లు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా


చెక్కు అందచేస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

**అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

వరుసగా 5వ ఏడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా పథకం ద్వారా లబ్దిదారులకు 7500 రూపాయల చొప్పున ఖాతాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమ చేయడం జరిగింది. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలోని ఎస్‌పిసి హాల్‌లో వీక్షణ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లాలో 2518 మంది కౌలు రైతులకు గాను 1.88 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలియచేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిసిసిబి ఛైర్‌పర్సన్ లిఖిత, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానశాఖ అధికారి రఘునాథరెడ్డి, జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## జాగ్రత్తగా విధులు నిర్వహించాలి



పింఛన్ రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

డి.హిరేహాళ్ సెప్టెంబరు 1 ప్రభాతవార్త

విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ బాస్కర్‌బాబు సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఈఓఆర్డీ బలరాంరావు, కార్యదర్శి కృష్ణయ్యలతో కలసి డి.హిరేహాళ్ మండల పరిధిలోని పులకుర్తి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీచేశారు. వృద్ధులు, దివ్యాంగులు తదితర పింఛన్ల డబ్బు పంపిణీ రికార్డులను పరిశీలించి పింఛన్ల పంణీలో చిన్న పొరపాటు జరిగినా పెద్ద మూల్యం చెల్లింక తప్పదని ఆయన సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ, రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు.

## దోతి ఫంక్షన్‌కు హాజరైన టీడీపీ నేతలు



మోక్షిత్‌ను ఆశీర్వదిస్తున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలం నర్సాపురం గ్రామానికి చెందిన వేలూరు హనుమంతరెడ్డి మనవడు మోక్షిత్ దోతి ఫంక్షన్ కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కేంద్రంలో వారి స్వగృహంలో హాజరై టీడీపీ సీనియర్ నాయకులు మల్లికార్జున, టిడిపి యువనేత ఉన్నం మారుతి చౌదరి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మాజీ మండల కన్వీనర్ దండ వెంకటేషులు, మాజీ జడ్పిటిసి కొల్హాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ కంకర మిషన్ రాజశేఖర్, నర్సాపురం వెంకటేషులు, కణేకల్లు ఆదినారాయణ, రాధాకృష్ణ, సన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడ్డ దున్నపోతు



కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని నారాయణపురం గ్రామ సమీపంలో ఓ పాడుబడ్డ బావిలో దున్నపోతు ప్రమాద వశాత్తు పడిపోయింది. మూడురోజులుగా అక్కడే ఉందని గొర్రెలకాపర్లు తెలిపారు. దానిని బయటకు తీయడానికి ప్రయత్నించిన ఫలితం దక్కలేదని వాపోయారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం..



టిడిపి మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మున్సిపాలిటీలోని 9వ వార్డులో శుక్రవారం టీడీపీ ప్రకటించిన మహాశక్తి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహాశక్తి ప్రతినిధులు తలసమ్మ, భాద్రుస్, పద్మావతి, లక్ష్మీదేవి, నిర్మల, లక్ష్మి, నాగమణి, లక్ష్మీదేవి, పుష్ప వతి, గంగమ్మ, లక్ష్మక్క, సాకమ్మ తదితరులు మాట్లాడారు. వైఎస్ఆర్‌సిపి ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఇకనైనా ఆ ప్రభుత్వానికి సాగనంపాలని విజ్ఞప్తిచేశారు. ఆరాచకాలు, అత్యాచారాలు, గంజాయి వ్యాపారం, ఇసుక మాఫియా తదతర, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడా లన్నా, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా టీడీపీతోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. అదే విధంగా మహిళా ప్రతినిధులు గ్రామంలో ఇంటింటికీ తిరిగి టిడిపి వినూత్నంగా రూపొందించిన మహిళ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు విరివిగా పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యతో కురుభ నీలప్ప ఆత్మహత్య



బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త,

మండలంలోని పోలేపల్లి గ్రామ వాసి అయిన కురుభ నీలప్ప (43)చాలారోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ గురువారం రాత్రి తన ఇంటిలోని ధూలానికి ఉరివేసుకొని అత్మహత్యచేసుకొన్నట్టు పోలీసులు తెలిపారు. పోలోపల్లివాసి అయిన కురుభ నీలప్ప గత 10 సంవత్సరాలుగా బెంగుళూరులో నివాసముంటు గురువారం పోలేపల్లి గ్రామానికి వచ్చిన నీలప్ప తన ఇంటిలో ధూలానికి ఉరివేసుకొన్నట్టు పోలీసులు తెలిపారు.

## మండల వ్యాప్తంగా 343 నూతన ఫెన్షన్‌లు మంజూరు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త,

మండలవ్యాప్తంగా 343 నూతన ఫెన్షన్‌లు మంజూరైనట్టు ఎంపిడీఓ దాసానాయక్ తెలిపారు. మండల వ్యాప్తంగా నూతన ఫెన్షన్‌ల కొరకు ధరకాస్తు చేసుకొన్న వారికి 343 ఫెన్షన్ మంజూరు కావడంతో నూతన ఫెన్షన్ దారులకు ఫెన్షన్‌ను అందించిన ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ అర్హతవుండి ఫెన్షన్ కోరకు ధరకాస్తు చేసుకొన్నవారికి ప్రభుత్వం ఫెన్షన్ మంజూరు చేస్తుందని తెలిపారు. నూతన ఫెన్షన్ మంజూరైన వారికి వేపులపర్తి గ్రామంలో ఫెన్షన్ అందించారు. అనంతరం నూతన ఫెన్షన్ వారి సర్టిఫికేట్‌లు ఎంపిడీఓ పరిశీలించారు.



నూతన పెన్షన్లను పంపిణీచేస్తున్న ఎంపిడీఓ

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం కన్వినర్ శ్రీరాములు



భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త,

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని తెదేపా కన్వినర్ శ్రీరాములు అన్నారు. మండంలోని గుండిగానిపల్లి గ్రామంలో కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు అదేశాలమేరకు మండలంలోని గుండిగానిపల్లి గ్రామంలో నిర్వహించిన భవిష్యత్తుకు నువ్వే గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా పెద్దఎత్తున తెదేపా కార్యకర్తలతో కార్యక్రమం నిర్వహిచిన కన్వినర్ శ్రీరాములు ప్రతి ఇంటికి తిరిగి అంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలకు వివరించారు చంద్రబాబు విడుదల చేసిన మ్యానిఫెస్టోను వివరించి ప్రజలు అలోచించి 2024లో చంద్రబాబును గెలిపించాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## వాల్మీకి నగర్‌లో మౌలిక సదుపాయాలను కల్పించాలి

**- సమరభేరి డిమాండ్ల పత్రాలను అందజేసిన సిపిఎం బి.మల్లికార్జున**

రాయదుర్గం,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణం 32వ వార్డు నందు గల వాల్మీకి నగర్‌లో మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు,విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని మున్నిపల్ అధికారులను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం ఆకాలనీ వాసులతో కలసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గంట పాటు వాల్మీకి నగర్ నందు బళ్ళారి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,మౌలిక వసతులు కల్పించాలని అధికారులు,పాలకుల దృష్టికి తీసుకెళ్లిన నేటికి కనీసం ఆ కాలనీలో ఒక విద్యుత్ వీధి దీపాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం విచారకలమని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబాస్తున్న ప్రజా వ్యతిరేక విదాలను నిరసిస్తూ సమరభేరి భాగంగా డిమాండ్లతో కూడిన వినతి వినతి పత్రాలను పట్టణ సచివాలయాల్లోని కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు,పట్టణ సహాయ కార్యదర్శి మధు,నాయకులు తిమ్మరాజు,రమేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ,సుభాన్,హారూన్, దాదాపీర్,నాగేంద్ర నాయక్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొన్న నీలి శంకరప్ప



సమావేశంలో పాల్గొన్న దృశ్యం

కంబదూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సభ్యుల మొదటి సమావేశంలో కంబదూరు వైసీపీ సీనియర్ నాయకులు నీఇ శంకరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని తెలియజేశారు. గత కొద్ది రోజుల క్రితం వైసీపీ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నీలి శంకరప్ప ఎంపికయిన విషయం తెలిసిందే.

## ఏకలవ్య విగ్రహానికి భూమి పూజ

కంబదూరు,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:



భూమి పూజ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఏకలవ్యుడు విగ్రహానికి ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు,ఎస్సీ,ఎస్టీ జేఏసి మండల అధ్యక్షులు డాబా రమేష్ కలసి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎరుకుల సంఘం అధ్యక్షులు రాజశేకర్, కంబదూరు సర్పంచ్ పద్మావతమ్మ ఆశీస్సులతో విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారెన్న,రామన్న,నన్నప్పయ్య,తిమ్మరాయుడు,జయరామ్,రాము తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ రాజేష్

కంబదూరు,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణంలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాల నిర్మూలన,బాలల హక్కులు,బాలల లైంగిక వేశింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేదిత చట్టం 2006 ప్రకారం 19 సంవత్సరాల లోపు ఉన్న అడపిల్లలకు,21 సంవత్సరాలలోపు వయసు కలిగిన మగ పిల్లలకు పెళ్లి చేయడం నేరమని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలకు సహకరిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వనజ అక్కమ్మ,ఆర్డీటి ఎటిఎల్ నారాయణస్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలలపై లైంగిక వేధింపులు ఎదురైతే నిర్భయంగా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాల్య విద్య కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడెతున్నాయని కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్,సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్,వైద్యధికారి ప్రవీణ్,సిహెచ్ఓ సత్యవతి,ఆర్డీటి సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం



## పాఠశాలలో తాగునీరు ఏర్పాటు



తాగునీటిని అందిస్తున్న ఉపేంద్రరెడ్డి

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బంది పడుతున్న క్రమంలో చలివెందుల వైసిపి సర్పంచు ఉపేంద్రరెడ్డి పాఠశాలలో 10 మంచినీటి క్యాన్లను ఏర్పాటు చేయించారు. ప్రతి రోజు విద్యార్థులకు మంచినీటిని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపేంద్రరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన పెన్షన్లు పంపిణీ

హిందూపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్ పంపిణీ చేస్తున్న మారుతిరెడ్డి

హిందూపురం మున్సిపల్ పరిధిలోని 21వవార్డు వెూతుకపల్లి పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్లను ఆ వార్డు కౌన్సిలర్ మారుతి రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారుతిరెడ్డి మాట్లాడుతూ అర్హతలు వుండి నమోదు చేసుకున్న వారికి కూడా త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన తహశీల్దార్



ఓటరు జాబితాను పరిశీలిస్తున్న తహశీల్దార్ బాబు

లేపాక్షి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పులమతి గ్రామంలో ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మార్పులు, చేర్పులు, తొలగింపు, తదితర వాటిని నిశితంగా పరిశీలించారు. బిఎల్ఓలు బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆయన తెలియచేశారు.

## వివాహానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని బేతాపల్లి గ్రామంలో మృతి చెందిన వైకాపా సీనియర్ కార్యకర్త సూర్యకాంతరెడ్డి కుమార్తె నందిని వివాహానికి 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ప్రకటించారు. 2011లో పార్టీ కార్యకర్త మృతి చెందడం జరిగింది, ఈ మేరకు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే వైవిఆర్ ఆ కుటుంబానికి శుక్రవారం వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మృతుని భార్య నీలావతికి ఆర్థిక సాయం అందచేశారు. పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ తమ పార్టీ అండగా వుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, బేతాపల్లి మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్‌రెడ్డి, వైకాపా మీడియా సెల్ కన్వీనర్ వరదరాజులు, బూత్ కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు గంగరాజు, నాగరాజు, శ్రీనివాసులు, వెంకటేష్, గోపాల్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలి -చైర్‌పర్సన్ వన్నూర్‌బీ



చైర్‌పర్సన్ కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు ప్రయాణీకుల భద్రతతో పాటు తమ కుటుంబసభ్యులను దృష్టిలో వుంచుకుని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వాహన డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ హితవు పలికారు. స్థానిక జీపు స్టాండ్‌లో శుక్రవారం డ్రైవర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడకుండా డ్రైవర్లు విధులు పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్య క్రమంలో సంఘం అధ్యక్షులు రమణ,ఉపాధ్యక్షులుమురళీకృష్ణ, గౌరవాధ్యక్షులురామకృష్ణయాదవ్, నాయకులు రామచంద్రయాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల అధికారి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రెల కాపరి మృతి

అమరాపురం,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:



మృతి చెందిన గొర్రెల కాపరి

మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన రంగనాథ్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. వివరాల్లోకి వేలితే ప్రతినిత్యం లాగా గొర్రెల మేపడానికి వేళ్ళగా వ్యవసాయ బోరు వద్ద వేసిన కంచె సమీపంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలియజేశారు. అయితే పూర్తి సమాచారం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. సంఘటన స్థలానికి అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఎఎస్ఐ రామాంజనేయులులు పరిశీలించినట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలి

**- పాఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు డిమాండ్**




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

గోరంట్ల,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బిసి వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను విడుదల చేయాలని ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్‌యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోరంట్ల పట్టణంలో శుక్రవారం వసతి గృహంలో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో వారుమాట్లాడుతూ హస్టల్ విద్యార్థులకు అందవలసిన మెస్‌చార్జీలను విడుదలచేయకుండా విద్యార్థులను పస్తులకు గురిచేస్తుంది. అప్పులు చేసి హాస్టల్స్ నడపలేక వార్డెన్లు నానా కష్టాలు పడుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి నెల విద్యార్థులకు అందాల్సిన మెస్,కాస్మోటిక్స్ చార్జీలను విడుదల అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు లోకేష్,కార్యదర్శి చంద్ర పాల్గొన్నారు.

## అప్పుల బాదతో వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన దృశ్యం

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:

మండలంలోని మల్లేనిపల్లి గ్రామానికి చెందిన తేజ(22) ఆత్మహత్య చేసుకున్నారు. తేజ ఎలక్ట్రాషియర్‌గా పని చేస్తూ జీవనం సాగించే వారన్నారు. మృతుడికి వివాహం కాలేదు. తన అవసరాల కోసం చిన్న చిన్న అప్పులు చేసి వాటిని తీర్చలేక మద్యానికి బానిపై అప్పులే చేసి వాటిని తీర్చలేక పనస్థాపం చెంది ఊజీ మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకన్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గం మద్యలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వైద్యుల వివరాల మేరకు పోలీసులు కేసు నమోదు చుసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## వేపాకు ఆలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:



వేపాకు అలంకరణలో అమ్మవారు

పట్టణంలోని సాలే వీధిలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి శ్రావణ శుక్రవారం సవదర్భంగా భక్తులకు వేపాకు ఆలంకరణలో దర్శనమిచ్చారు. తోలుత ఆలయ అర్చకులు వెంకటేష్ శర్మ ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకంతో పాటు విశేష పేజలు నిర్వహించి,వేపాకుతో ప్రత్యేక ఆలంకరణ చేశారు. ఈ ఆలంకరణ భక్తాదులను ఎంతగానో ఆకట్టుకుంది. మహిళలు అందరూ కూడా లలిత సహస్రనామ పారాయనాలు చేశారు. ఈ కార్యక్రమం బుగ్గ వంశస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## నిధులు ఉన్నా జరగని-నాడు నేడు పనులు!



తుప్పుపట్టిన ఇనుము దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:

మండల పరిధిలో కొన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నాబు నేడు పనులు విధులు ఉన్నా కూడా నిలిపివేసినట్లు సమాచారం. ముఖ్యంగా కొన్ని పాఠశాలల్లో నాడు నేడు పనులకు గాను తీసుకుని వచ్చిన ఇనుము పాఠశాల అవరణంలోనే తుప్పు పట్టిన కూడా అధికారుల్లో స్పందన కరువైంది. ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తపనతో ప్రభుత్వం లక్షలాది రూపాయలు నిధులను నాడు నేడుకు కేటాయించింది. సంబందిత అధికారుల పర్యవేక్షణ కోరవడడంతోనే నాడు నుడు పనులు నిలచిపోయినట్లు అయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు కూడా వాపోతున్నారు. ఇప్పటికైన సంబందిత ఉన్నతాధికారులు ప్రత్యేక చోరవ తీసుకోని మండలంలో ప్రారంభం కాకుండా నిలిచిపోయిన నాడు నేడు కింద పాఠశాల నిర్మాణపు పనులు జరిగే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## దేవిన హళ్లి మారెమ్మ దేవతకు విశేష పూజలు

అమరాపురం,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ ఉన్న దేవిన హళ్లి మారెమ్మ దేవతకు శుక్రవారం విశేష పూజా కార్యక్రమాలను కాలనీవాసులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు పంచామృత అభిషేకాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. అదేవిధంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని మహిళలు అత్యధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారకి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమ్మవారికి విశేష పూజల దృశ్యం



04ATP01_04ATP01.qxd 01-09-2023 PM 11:00 Page 1



# ఉర్దూ డిఐ పోస్టులు భర్తీ చేయాలి

## - ఎంఇఓ పోస్టులు భర్తీ చేసిన వారు ఉర్దూ డిఐ పోస్టులు భర్తీ మరిచిపోవడం విచారకరం - రూట

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ (ఉర్దూ డిఐ) పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోషియేషన్, ఆంధ్రప్రదేశ్ (రూట ఏపి) రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమాం బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, రాష్ట్ర వర్కింగ్ప్రెసిడెంట్ ఫైరోజ్ అహ్మద్‌లు డిమాండ్ చేశారు.

వందల సంఖ్యలో ఎంఇఓ పోస్టులు భర్తీ చేసిన విద్యాశాఖ అధికారులు డజను ఉర్దూ డిఐ పోస్టులు భర్తీ మరిచిపోవడం విచారకరమని, రాష్ట్ర రెండో అధికార భాష ఉర్దూకు సమ న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలోని పాత జిల్లాల్లో ఉర్దూ డిఇ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అదే విధంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, నంద్యాల, పల్నాడు, తిరు పతి, కోనసీమ జిల్లాలకు ఉర్దూ డిఐ పోస్టులు మంజూరు చేసి భర్తీ చేయాలని, ఈ జిల్లాల్లో ఉర్దూ మీడియం పాఠశాల అత్య ధిక సంఖ్య లో ఉన్న కారణంగా ఉర్దూ డిఐ పోస్టులు అని వా ర్యమని వారు తెలిపారు.


లయన్ ఇమామ్ భాషా రాష్ట్ర అధ్యక్షులు


సయ్యద్ ఇక్బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి


కె.ఫైరోజ్ అహ్మద్ రాష్ట్ర వర్కింగ్ప్రెసిడెంట్

# అన్నివర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

## - వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు

పామిడి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యం అవుతుందని వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండాపురం సచివాలయ పరిదిలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం కింద నూతనంగా మంజూరైన పెన్షన్‌ను శుక్రవారం సచివాలయ ఉద్యోగులతో కలిసి వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈసంర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం ఓ వరం అని తెలిపారు. నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో అనేక పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వయసు మీదపడి ఏలాంటి పని చేయలేని వారికి ఆసరగా నిలువాలన్న నిలువటానికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకాన్ని ప్రవేశపెట్టడటం జరిగింద న్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నేత సునీల్ కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో నూతన పెన్షన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగిందని తెలియ జేస్తూ రాష్ట్రాభి. వృద్ది ప్రజాసంక్షేమమే లక్ష్యం గా అన్ని వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ది సాదించేందుకు చేయూ తను అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్య మంత్రిగా కొనసా గాలని మునగల రంగనాయ కులు ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో సచివాలయ మహిళా సంరక్షక అది. కారి పద్మావతి, వైసీపీ నాయకులు సత్య, మురళీమోహన్, బాగ్య, వెంకటేష్, ధనుంజయ, గృహసారధులు రామాంజనేయులు, ధనుంజయ, వార్డు వాలంటరీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.


పెన్షన్ పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు.

# పంటలు ఎండుతున్నా పట్టించుకోని ప్రభుత్వం

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పంటలు ఎండిపోతున్నా, ప్రభుత్వంలో ఎంత మాత్రం చలనం లేదని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఒకప్రకటన విడుదల చేశారు. ఎన్నో ఆశలతో పంటలు పెట్టి నిలువునా నష్టపోయిన రైతుల గురించి వైసీ పీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడం బాధ్యతా బాధ్యతా రాహిత్యమన్నారు. అవకాశమున్న చోట్ల రక్షక తడులివ్వడానికి, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడానికి కనీస శ్రద్ద చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభం నుంచి వర్షాభావ పరిస్థితుల కారణంగా సకాలంలో విత్తనం పడలేదన్నారు. విత్తనం పడినా వానల్లేక పంటలు ఎండుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. సమీప ంలో నీటి సౌకర్యం ఉన్నప్పుడు రక్షక తడులిస్తే పంటలు బతికే వీలుంటుందన్నారు. అనంతపురంజిల్లాలో కొన్ని చోట్ల ఆర్డిటి ఎకాలజీ సెంటర్ ద్వారా రక్షక తడులిస్తుండడం ఆహ్వానించ దగ్గ పరిణామమన్నారు. అలాంటి ప్రయత్నాలు ప్రభుత్వం తరపున ఎందుకు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. వర్షాలు రాక వ్యవసాయ బోర్లలో కూడా నీటి మట్టం తగ్గుతోందన్నారు. ఫలితంగా కొన్ని చోట్ల పండ్లతోటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలుగుదేశం పాలనలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఉత్పన్నమైె నప్పుడు రక్షక తడుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన విషయాన్ని కాలవ గుర్తు చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రైతుల గురించి ఆలోచించే తీరిక లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఈ ఏడాది నెలకొని ఉన్న వ్యవసాయ సంక్షోభంపై పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టి, రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రారంభమైన ఎల్ఐసి 67వ వార్షికోత్సవాలు

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని భారతీయ జీవిత భీమా శాఖ 1 కార్యాలయంలో సినియర్‌బ్రాంచ్ మేనేజర్ బీడీ మధుబాబు అధ్యక్షతన ఎల్ఐసి 67 వారోత్సవాలు ఘనంగా జరిగాయి. భీమా వారోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ ప్రభంజన్ మాట్లాడుతూ.. భారతదేశంలో జీవిత భీమా రంగంలో ఎల్ఐసి అగ్రభాగాన ఉన్నదని, ఎన్ని ప్రైవేట్ బీమా సంస్థలు వచ్చినప్పటికీ 1956లో ప్రారంభమైనటువంటి ఎల్ఐసి సంస్థ పాలసీ దారులకు మెరుగైన సేవలను అందించడంలో ప్రజలు యొక్క పన్నులను పొందిందని కొనియాడారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు మాట్లాడుతూ.. భారతదేశంలో దాదాపు 32 వేల కోట్ల మంది పాలసీదారుల ను కలిగి ఉండి, 13 లోల మంది ఏజెంట్లతో, లక్ష మంది ఆఫీస్ సిబ్బందితో సేవలందిస్తున్నటువంటి ఏకైక సంస్థ భారతీయ జీవిత భీమా సంస్థ అని, క్లెయిన్స్ సెటిల్‌మెంట్‌లో, పాలసీదారు లకు మంచి బోనస్ ఇవ్వడంలో ఎల్ఐసి అగ్రభాగాన ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో క్లియా మేనే జర్ మధు, ఆఫీసర్ యూనియన్ అసోషియే షన్ పురుషోత్తం, సహాయ బ్రా ంచ్ మేనేజర్లు పని కుమార్, నందీశ్వర్, ఎంప్లాయీస్ యూ నియన్ నాయకులు సూరిబాబు, జ్యోతి బ్రభ, శ్రీదేవి, డెవలప్‌మెంట్ ఆపీసర్స్ తరపున విశ్వనాథ్, ఏజెంట్స్ అసో షియేషన్ తరపున తిరుప తయ్య, వేణుగోపాలు, వెంకటేశ్వరరెడ్డి, బాలం భాస్కర్, రామ చంద్రారెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.


ఎల్ఐసి 67వ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ జూనియర్ కళాశాల పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి

## - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం నగరంలో న్యూటౌన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగాఎ స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దానికి ప్రధాన నిదర్శనం పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుతు న్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమై దాదాపుగా నాలుగు నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటి దాకా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదు. చాలా దౌర్భాగ్యమైన విషయం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకపోగా ఇప్పటికే ఫస్ట్ యూనిట్ టెస్ట్ సెకండ్ టెస్ట్ కూడా పూర్తి చేసింది. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండానే పరీక్షలు పూర్తి చేసినటువంటి ప్రభుత్వానికి ఏ మాత్రం ఆలోచన జ్ఞానం లేదని ఈ సందర్భం గా ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహకారదర్శి సిద్ధు, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు శివ, ఎస్ఎఫ్ఐ న్యూటన్ జూనియర్ కమిటీ కార్యదర్శిలకు బాలు అధ్యక్షుడిగా మాదేశ్ ఉపాధ్యక్షులుగా సుదర్శన్ అనిల్ మహేష్ లక్ష్మికాంత్ గురు ప్రసాద్ తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది.



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

# పేదరికమే ప్రామాణికంగా పింఛన్లు పంపిణీ

## - నగర మేయర్ మహ్మద్‌వసీం

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పేదరికమే ప్రామాణికంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేస్తోందని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 29, 37, 38, 44వ డివిజన్‌ల పరిధ ఙలో నూతనంగా మంజూరు అయిన పింఛన్లను నగర మేయర్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యలతో కలిసి లబ్దిదారులకు అందజేశ్వారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. లబ్దిదారులకు 628 నూతన పింఛన్లు నగరంలో మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధం గా ఇంటి వద్దకే తెల్లవారు జామునే పింఛన్లు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని కొనియాడారు. అదే విధంగా 29వ డివిజన్‌లో నూతన రేషన్‌కార్డులను సైతం లబ్దిదారులకు అందించారు. ఆయా కార్యక్రమాలలో కార్పోరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, కమల్‌భూషణ్, నాయకులు ఖాజా, మధు, జావిద్, శీనా, దాదు, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొఆన్నరు.


నూతన పెన్షన్లను అందజేస్తున్న మేయర్ వసీం

# అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ

## - పత్తి చంద్రశేఖర్‌కు రాఖీ కట్టిన వీర మహిళలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం హౌసింగ్ బోర్డులోని పత్తి చంద్రశేఖర్ నివాసంలో వీరమహిళలకు ఆయన రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సంస్కృతులను గౌరవించే జనసేన పార్టీలో వీర మహిళలకు అగ్రస్థానం ఉందన్నారు. సమస్యలపై వెనుచూపని పోరాటాలు చేసే వీర మహిళలు సంస్కృతులు సంప్రదాయాల పరిరక్షణలో అంతే బాధ్యతగా వ్యవహరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవడం గర్వకారణం అన్నారు. ఉమ్మడి అనంత జిల్లాలోని వీర మహిళలకు అన్నగా తాను ఎప్పుడు అండగా నిలుస్తానని పత్తి చంద్రశేఖర్‌కి భరోసా ఇచ్చారు.


పత్తి చంద్రశేఖర్‌కు రాఖీ కడుతున్న వీర మహిళలు

# ఈ నెల 3న జంప్ రోప్ జిల్లా జట్టులు ఎంపిక పోటీలు

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లా సబ్ జూనియర్స్, సీనియర్స్ జంప్ రోప్ ఎంపిక పోటీలు ఈ నెల సెప్టెంబర్ 3వ తేది అనంతపురం పట్టణంలోని అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు అనంతపురం జిల్లా జంప్ రోప్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శినవీన్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో సెలెక్ట్ కాబడిన జంప్ రోప్ క్రీడాకారులు ఈ నెల అనగా సెప్టెంబర్ 9 నుంచి 10 వరకు గుంటూరు జిల్లా తెనాలిలో జరగబోయే రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీలలో అనంతపురం జిల్లా తరపున పాల్గొంటారు. కావున ఆసక్తి గల క్రీడాకారులు జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనవలెనని, క్రీడాకారులు తమతోపాటు ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్ తీసుకుని రావాలని, పూర్తి వివరాలకు జంప్ రోప్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శిని సంప్రదించాలని ఇతర వివరాలకు 9347217905లో సంప్రదించాలన్నారు.

# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాని విజయవంతం చేయండి

## గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, సెప్టెంబర్01ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్.వైఎస్. రాజశేఖ ర్‌రెడ్డి 14 వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటల 30 నిమి షాలకు రుద్రంపేట పంచాయితీలోని సచివాలయం 2లో వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి 14 వర్ధంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరుగుతు ందని కావున ఈ కార్యక్రమానికి ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, వైఎస్ ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటర్లీ, పంచాయితీ సిబ్బం ది, మరియు కార్మికులు తరలి వచ్చి ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ పిలుపునిచ్చారు.


సుగాలి పద్మావతి ఆది నారాయణ నాయక్

# టిటిడి పాలక సభ్యుడిని కలిసిన ఆహార సలహా మండలి సభ్యులు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు అశ్వర్థనాయక్‌ను ఆహార సలహా మండలి సభ్యులు గుజ్జల లక్ష్మణ్‌కుమార్ శుక్రవా రం మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని రైల్వే స్టేషన్ సమీపాన గల నలంద కళాశాల వద్దనున్న టిటిడి బోర్డు మెంబర్ కార్యాల యంలో కలిసి శాలువా కప్పి పూల మొక్క అందజేసి శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా గుజ్జల లక్ష్మణ్‌కుమార్ మాట్లా డుతూ.. గిరిజనుల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గిరిజనులు సీఎం జగన్‌కు రుణపడి ఉంటారన్నారు. కార్యక్ర మంలో కార్తిక్, షామీర్, షాషు, సోహెల్, గైబు, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.


అశ్వర్థనాయక్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న దృశ్యం

# ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు రావాలంటే చంద్రబాబు రావాల్సిందే

## ప్రజలందరికి న్యాయం చేసేలా చంద్రబాబు ప్రణాళికతో ఉన్నారు - మీ భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారెంటీగా ఉంటారు,మాజీ మంత్రి పరిటాల సునీత - పాముదాయిలో బాబు షూరిటీ,భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ప్రారంభం.

అనంతపురం రూరల్, సెప్టెంబర్01ప్రభాతవార్త:

వైఎస్సార్సిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర మొత్తం అస్తవ్యస్తంగా మారిన ఏపికి మంచి రోజు రావాలంటే నారా చంద్రబాబు నాయుడు మళ్లీ సిఎం కావాల్సిందేనాని మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలం సోమలదొడ్డి సంచాయితీ పాముదాయి గ్రామంలో బాబు షూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాని పరిటాల సునీత ప్రారంభించారు. అదే విధంగా స్థానిక, మండల నాయకులతో కలసి రిజిస్ట్రేషన్ల ప్రక్రీ యను మొదలు పెట్టారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రస్తుతం ఏం పథకాలు వస్తున్నాయి, ఎంత లబ్ది జరుగుతోందన్న వివరాలను ఆరా తీశారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందే పథకాలు, వాటీ వలన కలిగే లబ్దిని ప్రజలకు వివరించారు. జగన్ ప్రభుత్వం ఎక్కడ చూసినా పథకాల్లో కోతలు పెడుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటీ పరిస్థితి ఉండదన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశ పెట్టీన మినీ మ్యానిఫెస్టో ద్దారా ఆరు అద్భుతమైన పథకాలను దృష్టిలో ఉంచుకుని ప్రణా ళిక చేశారని ఇది కచ్చితంగా ప్రజల జీవితాల్లో మార్పు తెస్తుందన్నారు. చంద్రబాబు ఏదైనా ఒక పథకం చెప్పారంటే కచ్చితంగా అన్నీ ఆలోచించే ప్రకటీస్తారన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసే విధంగా పథకాలు ఉంటాయన్నారు. నేటీ నుంచి 45 రోజులు పాటు ఈ కార్యక్రమం కొనసాగ దం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులంత ప్రతి ఇంటీకి వస్తారని ప్రజలంతా సహకారించాలని ఆమె కోరారు. అనంతరం నాయకులు ఆమెను గజమాలతో సన్మానించారు. నాయకులతో కలసి టీడీపి మినీ మానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జింకా సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శి పాముదాయి రఘు, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మాజీ ఎంపిపి మాధవి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు, పాముదాయి వెంకటేష్, మాజీ ఎంపిటిసి నారాయణస్వామి, శ్రీనివాసులు, ఆత్మకూరు కన్వీనర్ శ్రీనివాసులు, శశాంక్, కురుకుంట నారాయణ స్వామి, రంగయ్య, నెట్టేం వెంకటేష్, రామ్మూర్తి నాయుడు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత.


టిడిపి మినీ మానిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

# రీ సర్వే ప్రకియవేగవంతం చేయండి

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

జగనన్ శాశ్వత భూ హక్కు భూరక్ష పథకం క్రింద జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తీ చేయాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రామకృష్ణన్, తహశీల్దార్లు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్‌లు ఉప సర్వేపరిశీలకులు తదితరులతో సంయుక్త కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు జిల్లాలో మొదటి దశలో 26 గ్రామాల్లో రీ సర్వే ప్రకియ జరగ్గా భూ పత్రాలు కూడా పంపిణీ చేయడం జరిగిందని, స్టోన్ ప్లాంటేషన్ ప్రకియ పూర్తీ చేయడం జరిగిందన్నారు. రెండవ దశలో 59 గ్రామాల్లో 13 నోటిఫికేషన్, డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ జారీ చేయబడినదన్నారు. ఇందులో మిగిలిన గ్రామాల్లో కూడా స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తీ చేయాలని, మూడవ విడతలో 209 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, వెటంజేషన్, గ్రామ సర్వే లాగిన్ మరియు విఆర్ఓ ఆర్‌డిఓలు, తహశీల్దార్ తదితర అంశాలకు సంబ ం ధించి ముఖ్యంగా డిసెం బర్ 31నిర్దేశిత సమయం లో ప్రత్యేక దృష్టి సారించి అన్ని రకాల ప్రకియలు పూర్తీ చేయాలని ఆదేశించారు.


మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

# తొలగించిన ఓట్లపై స్వయంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## -జాబితా పునఃపరిశీలన పక్కాగా జరగాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

బుక్కపట్నం రూరల్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలన ప్రక్రియ పక్కాగా జరగాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం బుక్కపట్నంలోని షాదీమహల్ వద్ద రైస్ గోడన్ వెనుక భాగాన ఉన్న 39వ పోలింగ్ కేంద్రం పరిధిలోని రాజేశ్వరమ్మ, లక్ష్మిదేవి ఇళ్ళను జిల్లా కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బిఎల్ఓలు ఇంటిని సందర్శించారా? లేదా? ఇంటింటా ఓటర్ల సర్వే కార్యక్రమం జరిగిందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. దీంతో తాను రెండు ఓటరు కార్డులు కలిగి ఉన్న విషయం బిఎల్ఓకు విన్నవించడం జరిగిందని, ఆ మేరకు ఒక కార్డును తొలగింపుకు దరఖాస్తు చేసుకున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మీకు ఒక కార్డు రద్దు అవుతుందన్నారు. అలాగే గ్రామ పంచాయతీలో మరణించిన కారణంతో తొలగించిన వివిధ ఓట్లను స్థానిక చుట్టు ప్రక్కల ఇళ్ళ వారితో కలెక్టర్ స్వయంగా చర్చించి బంధువులు, గ్రామస్తులతో వారు నిజంగానే చనిపోయారా? లేదా? అన్నది అడిగి తెలుసుకున్నారు. ఓటును తొలగించే ధృవీక రణ పత్రంపై వివిధ రాజకీయ పార్టీల బిఎల్ఎల సంతకాలను తప్పని సరిగా తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూ చించారు. ఈ కార్యక్ర మంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహశీల్దార్ కరుణాకర్, విఆ ర్‌ఓ కృష్ణయ్య, బిఎల్ఓ చంద్ర కళ, తదితరులు పాల్గొన్నారు.


ఓటరు తొలగింపుపై స్వయంగా విచారిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

# పోలీస్ సమస్యల పరిష్కారానికి కృషి

## - జిల్లా ఎస్పి ఎస్.వి.మధవ రెడ్డి


పోలీసుల సమస్యలను ఆలకిస్తున్న జిల్లా ఎస్పి


పరేడ్‌ను పరిశీలిస్తున్న ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట ్టపర్తి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీస్ దర్బార్ కార్యక్రమంలో తమ సమస్యలను పలువురు పోలీసులు ఎస్పి దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజల భద్రతను కాపాడే పోలీసుల సిబ్బందికి సమస్యలు ఉంటే వాటిని తీర్చే బాధ్యత తనపై ఉందని ఎస్పి తెలియజేశారు. నేరుగా ప్రతి ఒక్కరి నుండి సమస్యలు విని వాటిని తప్పక పరిష్కరిస్తానని ఎస్పి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పి విజయ్‌కుమార్, ఆర్ఐలు టైటాస్, నారాయణలు పాల్గొన్నారు.

# జెఎన్‌టియు పాలకవర్గం నియామకం

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

జెఎన్‌టియు పాలక వర్గంలో నూతన సభ్యులను నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ పరిధిలో ముగ్గురికి పాలక వర్గంలో అవకాశం కల్పించారు. యూనివర్సిటీ కళాశాలల కోటాలో సీనియర్ ఆచార్యులు దుర్గా ప్రసాద్, యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ కోటాలో వసుంధర, టీచర్స్ కోటాలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రామశేఖర్‌రెడ్డిలను నియమించారు. కార్యవర్గ పాలక వర్గంలో నియమితులైన ముగ్గురిని విసి రంగజనార్ధన్, రిజిస్ట్రార్ శశిధర్, రెక్టార్ విజయ్‌కుమార్‌లు అభినందించారు.


రామశేఖర్‌రెడ్డి


దుర్గా ప్రసాద్


వసుంధర

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి

## - జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లోమరోమారు వైసీపీ జెండా ఎగిరేలా కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు పైలా నరసి ంహయ్య పిలుపు నిచ్చారు. వైసీపీ జిల్లా కమిటీలో ఇటీవల నియమితులైన కార్యవర్గ సభ్యుల తొలి సమావేశాన్ని శుక్రవారం జిల్లా వైకాపా కార్యాల యంలో నిర్వహించారు. కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ.. నూతన కార్యవర్గ సభ్యులు మీమీ నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు జిల్లా అధ్య క్షుడిని ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.


జిల్లా అధ్యక్షున్ని సత్కరిస్తున్న నేతలు

# నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన హరికుమార్

నార్పల రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

నార్పల మండల తహశీల్దార్‌గా హరికుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు సిఎస్‌డిటి రాజశేఖర్, ఆర్ఐ రాణిజ్యోతి, విఆర్ఓలు కేశవరెడ్డి, రామకృష్ణ, వంశీకృష్ణారెడ్డి, చంద్ర, దాదాపీర్, లక్ష్మన్న, చైతన్యకుమార్, నాగరాజు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.


బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ హరికుమార్

# నేడు ఎల్‌కెపిలో నాటక ప్రదర్శన

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని లలిత కళాపరిషత్ ప్రాంగణంలో శనివారం వెంకటేశ్వర నాట్య కళామండలి అధ్యక్షులు సోమిరెడ్డి ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు లలిత కళాపరిషత అధ్యక్ష, కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, పద్మజలు ఒక ప్రకటనలో తెలిపా రు. నాటక ప్రదర్శనకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నగర మేయర్ మహమ్మద్‌వసీం ముఖ్యఅతిథులుగా హాజరవుతారని వారు పేర్కొన్నారు.

# యువతీయువకులకు వకృత్వపు పోటీలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాలల్లో భాగంగా 3వ రోజు ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో యువతీయువకులకు జాతీయ విద్యా విధానం-2020 అనే అంశంపై వకృత్వపు పోటీలను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ప్రిన్సిపాల్ పతికి రమేష్‌నారాయణ, ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, జీవన్‌కుమార్, సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం అధ్యాపకురాలు ఓ.ప్రణతి, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు కె.దివ్యతేజ, ప్రగతిపథం యూత్ అసోసియేషన్ కె.జయమారుతి, తదితరులు పాల్గొని ఆన్‌లైన్ ద్వారా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోన్ని అన్ని కళాశాలల విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు కె.దివ్యతేజ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా వుందన్నారు. ఈ ఎడ్యుకేషన్ పాలసీలోని విషయాల అవగాహన కోసం ఈ సదస్సును నిర్వహించామని ఈ సదస్సుకు జ్యూరీ మెంబర్‌గా వ్యవహరించిన సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యాపకురాలు ప్రణతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పాల్గొన్న విద్యార్థులకు శుభాభినందనలు తెలియచేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 3వతేదీన ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించే గురుపూజోత్సవ వేడుకల్లో బహుమతులు అందచేయడం జరుగుతుందని తెలియచేశారు.

# నూతనంగా మంజూరైయిన పెన్షన్లు పంపిణీ


పెన్షన్లు పంపిణీచేస్తున్న ప్రజాప్రతినిదులు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైయిన పెన్షన్లు సర్పంచు పార్వతి అధ్యక్షతన శుక్రవారం బుక్కరాయసముద్రం గ్రామానికి సంబందించి 54 మంది పింఛనుదారులకు పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, జడ్పిటీసీ నీలం భాస్కర్, వైసిపి మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి, ఎంపిడిఓ విజయభాస్కర్, బుల్లే నారాయణస్వామి, కాలవ నారాయణస్వామి, చాపల రమణ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితిరులు పాల్గొన్నారు.